విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

ఆ భూమి ఆసామిది కాదు... అప్పన్న స్వామిది

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవత శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి స్వామివారి దేవస్థానంకు న్యాయ వివాదంలో చిక్కుకున్న భూమికి సంబంధించి సీసీఎల్ ఏలో అనుకూలంగా తీర్పు వచ్చిందని కార్య నిర్వహణాధికారి వి.త్రినాథరావు తెలిపారు. మాధవధారలో దేవస్థానానికి చెందిన 11.48 ఎకరాల భూమి తనదంటూ ఆ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి 1896ల హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు అనుకూలంగా తీర్పు వెలువడినట్టు తెలిపారు. దాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించగా అక్కడ తీర్పు దేవస్థానానికి అనుకూలంగా వచ్చిందన్నారు. వివిధ భూరికార్డులను సీసీఎల్ఏ కమిషనర్ పరిశీలించాక ఆ 1246 ఎకరాలు దేవస్థానానికి చెందుతాయని తుది తీర్పు వెలువడిందన్నారు. సంబంధిత భూమి విలువ ప్రస్తుత లెక్కల ప్రకారం రూ.400 కోట్లు ఉంటుందని ఆ భూమి ఆసామిది కాదు అప్పన్న స్వామిదని ఈవో అన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ

విశాలాంధ్ర - రాంబిల్లి: టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో మూలజంప గ్రామంలో నిర్వహించిన కార్యక్ర మంలో రాంబిల్లి మండల పార్టీ అధ్యక్షులు

వసంతవాడ వెంకటేశ్వరరావు (దిన్ బాబు) పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మూలజంప గ్రామ మాజీ సర్పంచ్ వేగి రాము, మండల పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి ఏవిఎస్ ప్రసాద్, మాజీ పాల సంఘం అధ్యక్షులు కోరుబిల్లి సత్తిబాబు, కాళ్ళ అప్పారావు, పండూరి నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ పండూరి శ్రీను, వేగినాయుడు, వేగి శ్రీను, వేగి గోవిందా, కాళ్ల సత్తిబాబు, కాళ్ళ సూరిబాబు, జలపాల అప్పల నాయుడు, మాజీ వైస్ సర్పంచ్ కాళ్ల సూరిబాబు, వేగి భాస్కరరావు పాల్గొన్నారు.

పేరుకు సీనియర్ నాయకులు కార్యాచరణలో కురు వృద్ధులు

విశాలాంధ్ర -మునగపాక: టీడీపీ పార్టీ స్థాపన నుంచి అప్పటి పరవాడ నియోజకవర్గానికి కంచుకోటగా వున్న మునగపాక మండలంలోని సీనియర్ నాయకుల తీరును చూసి ఆశ్చర్యపోయే పరిస్థితి ఏర్పడింది. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నియోజకవర్గ విభజన జరిగి అప్పటి ప్రభుత్వం హయాంలో సైతం దేశం పార్టీకి వెన్నెముకగా నిలిచిన మండల పార్టీ దేశం నాయకులు కురువృద్ధులుగా మారారని దేశం అభిమానులు వాపోతున్నారు. దేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు అన్ని తామై మండలాని శాసించి అత్యున్నత పదవులు పొందిన నాయకులు ప్రకటనలో గంబీర్యం గుప్పిస్తున్నారని, తప్పిస్తే కార్యాచరణలో కినుకు వహించడం పట్ల వివిధ గ్రామాల దేశం నాయకులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కష్టకాలంలో వున్న దేశం పార్టీకి పూర్వ చైతన్యం తీసుకు వచ్చేందుకు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వృధాప్యంలో వున్నప్పటికీ నూతన ఉత్సహంతో అనేక ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై కార్యక్రమాలు చెప్పడుతున్నారు. అహర్నిశలు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేస్తూ కార్యక్రమాలలో కార్యకర్తల నుంచి మండల స్థాయి నాయకుల వరకు ప్రజలను చైతన్యవంతులని చేయాలని పిలుపునిస్తున్నారు. అయితే ఉన్నత పదవులు అనుభవించిన నాయకులు నేడు పార్టీ అభివృద్ధికి ఉత్సాహం చూపించకపోగా పార్టీ కార్యక్రమంలో ప్రదర్శనలు నిర్వహించడం పట్ల దేశం మండల శ్రేణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు మండలంలోని పరిస్థితులను చక్కదిద్దును నాడే ఎలమంచి నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ 2024 ఎన్నికలలో విజయం సాధించడానికి సాధ్యం అవుతుందని పలువురు విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

సింహాద్రప్పన్న అన్నదానానికి కూరగాయలు తరలింపు

విశాలాంధ్ర - హుకుంపేట: ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని మండల కేంద్రం నుంచి సింహాచలంలో వరాహనరసింహ స్వామి దేవాలయానికి కూరగా యాలు, గుమ్మడి కాయలు మంగళవారం పంపించారు. స్థానిక కోరిబిల్లి కనకమహాలక్ష్మి ఆధ్వర్యంలో స్థానికంగా పండే కూరగాయాలు, చింతకాయలను సేకరించి, కొనుగోలు చేసి వాటిని ప్రత్యేక వాహనంలో దేవస్థానానికి పంపించామని దేవాలయంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమాలకు వీటిని వినియోగిస్తారని ఆమె తెలిపారు. దేవాలయాల్లో ఈ కూరగాయాలు ముక్కోటి ఏకాదశి నాడే కాకుండా దేవలయల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించే సమయల్లో అన్నదాన కార్యక్రమాలకు మండలం నుంచి కూరగాయలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామరాజు, జగమ్మ, మనికంఠ, భవాని, వెంకటేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చిట్టినాయుడుకి ఘన నివాళులు

విశాలాంధ్ర - పాడేరు: స్థానిక మాజీ శాసనసభ్యులు, స్వర్గీయ కొట్టగుల్లి చిట్టినాయుడు వర్ధంతి వేడుకలు పాడేరులో ఘనంగా నిర్వహించారు. స్థానిక శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్బ నర్సింగరావు, వైసీపీ

శ్రేణులు ఆయన విగ్రహానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొట్టగుల్లి నాయుడు కుటుంబ సభ్యులు సుబ్బారావు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర - కె.కోటపాడు: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఆదివారం 1996-97 సంవత్సరము పదవ తరగతి చదివిన విద్యార్థులు భారత రత్న, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆ బ్యాచ్ విద్యార్థుల ప్రతినిధి భత్తి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ బ్యాచి ఆ స్కూల్లో పదవ తరగతి చదివి 25 సంవత్సరాలు అవుతున్నందున అందుకు గుర్తుగా అబ్దుల్ కలాం విగ్రహం ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు బోకం ప్రసాద్, మల్లాది కామేష్, బండారు రామన్నపాత్రుడు, డి వెంకట్, కొల్లి సోమనాథ్, బి. లక్ష్మణ పాల్గొన్నారు.

గొన్న కళాశాలలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - పరవాడ: గొన్న కళాశాలలో క్రిస్మస్ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన క్రిస్మస్ ట్రీ, క్రీస్తు జననం కళా ఖండాలను ప్రదర్శించారు. కళాశాల

సెక్రటరీ గొన్న హేమచంద్ నాయుడు వీటిని తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా హేమ చంద్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులలో కులమత బేదాలు ఉండకూడదన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పివిఎస్ఎన్ మూర్తి విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: మండలంలోని శ్రీరాంపురం గ్రామం వద్ద ఉన్న ప్రేమ స్వరూపి మినిస్ట్రీస్‌లో క్రిస్మస్

వేడుకలు ఘనంగా నిర్వహించారు. గీతాలు ఆలపించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగతా శ్రీనివాస్, సీపీఐ మండల కార్యదర్శి వెలుగుల అర్జున్‌రావు, రౌతు రామచంద్ర, జగతా వెంకటరమణ, తోట నాగేశ్వర రావు, మినిస్ట్రీస్ నాయకురాలు లిల్లీ, పాస్టర్లు ప్రేమదాస్, ప్రేమకుమార్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

యస్.రాయవరం: మండలంలోని క్రిస్మస్ పండుగ ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండలంలోని

యస్.రాయవరం, దార్లపూడి, కొరుప్రోలు గ్రామాల్లో చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పెనుగొల్లు, అడ్డు రోడ్డులో చర్చిలో జరిగిన కార్యక్రమంలో పాయక రావు పేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వ రరావు, అద్దేపల్లి నూకినాయుడు పాల్గొన్నారు.

కార్మిక కర్షకులకు వెన్ను దన్నుగా సీపీఐ

విశాలాంధ్ర - పెందుర్తి : పోరాటాలతో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ బడుగు బలహీన వర్గాలు, కార్మికులు, కర్షకులకు వెన్నుదన్నుగా నిలుస్తోందని సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిల్ల పైడిరాజు అన్నారు. సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవం పెందుర్తి ఏరియా సమితి ఆధ్వర్యంలో భర్ధన్ నగర్ కాలనీలో ఆదివారం ఘనంగా జరిగింది. పైడిరాజు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. బడుగు బలహీనర్గాలకు, కార్మిక కర్షకులకు వెన్ను దన్నుగా నిలిచిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్ట్ పార్టీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయుకులు ఆర్. శ్రీనివాసరావు, వై.రాంబాబు, పెందుర్తి శాఖ సమితి కార్యదర్శి అసిరినాయుడు, పార్టీ సభ్యులు, రాము, నారాయణరావు, రామారావు, సింహాచలం, శ్రీను కాలనీ వాసులు పాల్గొన్నారు.

పాడేరు: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 98వ ఆవిర్భావ దినోత్సవం పాడేరు పాత బస్టాండ్ వద్ద ఘనంగా పార్టీ నాయకులు నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి కూడ రాధాకృష్ణ సభా అధ్యక్షత వహించారు. సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. శ్రామికులను సమీకరించి యూనియన్లు ఏర్పాటు చేసి వారి హక్కుల

కోసం, ఎనిమిది గంటల పనిదినం కోసం, వేతనాల కోసం, న్యాయబద్ధమైన సామాజిక భద్రత కోసం పోరాడిందని పేర్కొన్నారు. ఆదివాసి ప్రాంతంలో బాక్సైట్ మైనింగ్‌కు వ్యతిరేకంగా, హైడ్రో పవర్ ప్రాజెక్టు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ అనేక పోరాటాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ అమర్, మచ్చమ్మ, వసంత పాల్గొన్నారు.

విశాఖ: దేశంలో కార్మికులు, శ్రామిక వర్గం కోసం పోరాటాలు ద్వారా సిపిఐ అనేక చట్టాలను సాధించిందని, వాటిని కాపాడుకోవడానికి శ్రామికులందరూ ఐక్యంగా ఉద్యమించాలని సిపిఐ భీమిలి ఏరియా సీనియర్ నాయకుడు అల్లు బాబురావు అన్నారు. సిపిఐ 98వ వార్షికోత్సవం సందర్భంగా చిట్టివలస సిపిఐ శాఖలో డి.రామిరెడ్డి, కొండపేట శాఖలో కానూరి రాంబాబు, చావులమదుం శాఖలో మావూరి నర్సింగరావు, సిపిఐ కార్యాలయం వద్ద కానూరి రాంబాబు, విల్సన్ పేటలో తూతిక సోమరాజు, తగరపువలస జంక్షన్ చెల్లూరి అప్పారావు, జి ఆర్ భవనం వద్ద చిల్ల రామ పైడి, అల్లూరి సీతారామరాజు కోలనీలో వి వెంకట్రావు, ఎరుసుపేటలో వై.కొత్తయ్యరెడ్డి సిపిఐ పతాకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమా లలో కామ్రేడ్ నూలు ఆదినారాయణ, మావూరి వీర్రాజు, ప్రజానాట్య మండలి కళాకారుడు మానుకొండ సత్యారావు, ఎరుసు అప్పల నరసయ్య, అల్లం గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల: మండలంలోని వెంకటాపురంలో సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీపీఐ సీనియర్ నాయకులు కాళ్ళ రాంబాబు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ మాకిరెడ్డి రామునాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శివలంక కొండలరావు, మండల కార్యదర్శి సింగంపల్లి నాగేశ్వరావు, గొర్లి వీర్రాజు, పైల సత్యనారాయణ, నూక రాజు, అప్పలనాయుడు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

అధికారం కాదు.. ఆత్మీయతే శాశ్వతం

మంత్రి బొత్స సత్యనారాయణ

విశాలాంధ్ర - అనకాపల్లి: అధికారం శాశ్వతం కాదు.. ఆత్మీయతే శాశ్వతం అని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. కొత్తూరు సమీపంలోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం ప్రాంగణంలో ఆదివారం ఏర్పాటు చేసిన అనకాపల్లి తూర్పు కాపు వెల్ఫేర్ అసోసియేషన్ ఫ్యామిలీ పిక్నిక్‌లో పాల్గొన్న మంత్రి బొత్స మాట్లాడుతూ తమలో ఉన్నత స్థాయిలో ఉన్నవారు పక్కవారికి చేయూతని అందించాలని సూచించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ తనకు ఇంతటి హోదా లభించడానికి తాను ఈ కులంలో పుట్టడమే కాకుండా, గురునాథరావు కడుపున జన్మించడమే కారణమని అన్నారు. ఐదు దశాబ్దాలుగా తన తండ్రి, తాతను రాజకీయంగా మీరంతా అక్కున చేర్చుకున్నారని అన్నారు. ఉన్నత హోదాల్లో ఉన్నవారం ఎవరికి ఏ సమస్య ఎదురైనా, దానికి పరిష్కార మార్గాన్ని చూపుతామని అమర్నాథ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, ప్రభుత్వ విప్ ధర్మ శ్రీ, తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, పలక రామ, తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ పప్పల చలపతిరావు, కసింకోట ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు, అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ యశోద రవి, జాజులు ప్రసన్నలక్ష్మి, జాజుల రమేష్, కొండా రాజీవ్, కార్పొరేటర్ నీలబాబు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా వుండాలి: ధర్మశ్రీ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: కాపు జాతికి ఏ ఒక్కరు ద్రోహం చేయవద్దని, ఎవరు ఎక్కడ ఉన్నా అందరినీ సమానంగా ఆదరించాలన్నదే మిర్యాల వెంకటరావు సిద్ధాంతం అని దానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉందామని రాష్ట్ర ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. ఆదివారం ఇక్కడ సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో రాయలసేన ట్రస్ట్ ఆధ్వ ర్యంలో దివంగత నేత మిరియాల వెంకటరావు 83వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ధర్మశ్రీ మాట్లాడుతూ ఎన్నో సందర్భాల్లో ఐక్యతలేకపోవడం వల్లే పూర్తిగా ఎదగలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు హనుమంతరావు, శివ శంకర్, నుంచి నేటి బొత్స సత్యనారాయణ వరకు కూడా ఎంతో మంది ఉన్నత స్థాయికి వెళ్ళినప్పటికీ కూడా ఆశించిన స్థాయిలో

ఎదగలేకపోయామన్నారు. కాపు, తెలగ ,బలిజ, ఒంటరి, మున్నూరు కాపులతో పాటు ఎవరు ఎక్కడ ఉన్నా, ఏ పార్టీలో ఉన్నా వారిని తప్పకుండా ఆదరించాలని కోరారు. కార్యక్ర మంలో సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు, రాయ ల సేన అధ్యక్షులు ఈశ్వర్, కాపు సామాజిక నేతలు గాదె బాలాజీ, దొరబాబు, కరణం కళావతి, శ్యామలతో పాటు పెద్ద ఎత్తున నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

పాలకులకు ఎర్రబొమ్మల రహదారి సమస్య పట్టదా

ఎంపీటీసీ సభ్యుడు సత్తిబాబు

విశాలాంధ్ర - చింతపల్లి: అభివృద్ధి మంత్రం జపించే పాలకులకు, అధికారులకు గడచిన కొన్నేళ్లుగా అధ్వాన్నంగా ఉన్న తమ రహదారి సమస్య పట్టదా అని ఎర్రబొమ్మల పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు సెగ్గే సత్తిబాబు అన్నారు. గడచిన కొన్నేళ్లుగా పాలకుల, అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా దర్శనమిస్తూ ఆ ప్రాంత ప్రజలకు ప్రయాణ సమయాలలో ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తున్న ప్రధాన రహదారిని భారతీయ కమ్యూనిస్టు పార్టీ ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సత్తిబాబు ఆధ్వర్యంలో ఆ ప్రాంత గ్రామాల ప్రజలు ఆదివారం శ్రమదానంతో కొంతమేర బాగు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా ఎర్ర బొమ్మల పంచాయితీ భారత కమ్యూనిస్టు పార్టీకి కంచుకోటగా ఉండడంతో నాటి తెలుగుదేశం ప్రభుత్వం, ఆ తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రస్తుతం పరిపాలన సాగిస్తున్న వైకాపా ప్రభుత్వాలు తమ ప్రాంత అభివృద్ధి పై నిర్లక్ష్యం ప్రదర్శించాయని అన్నారు. గతంలో చింతపల్లి నియోజకవర్గంగా ఉన్న సమయంలో భారత కమ్యూనిస్టు పార్టీ శాసనసభ్యునిగా ఉన్న గొడ్డేటి దేముడు చొరవతో నర్సీపట్నం నుండి చింతపల్లి, చింతపల్లి నుండి పెద్దగెడ్డ, సాడిక, ఎర్ర బొమ్మల, పెద్దూరు మీదుగా కొండ వంచుల వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండేదని, తరువాత వచ్చిన తెదేపా, కాంగ్రెస్, వైకాపా ప్రభుత్వాలు తమ ప్రాంత అభివృద్ధిపై చిన్నచూపు చూడడంతో తమ ప్రాంత ప్రజలు కనీస రహదారి సౌకర్యానికి నోచుకోక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యుడు సెగ్గే చిన్నబ్బాయి, బురిటి సత్యనా రాయణ, పాడి పుల్లయ్య, కూడా రాజుబాబు, బాపూజీ, చిన్నాలు దొర, ఎర్ర బంద కొండ వంచుల ఎర్ర బొమ్మల పెద్దూరు, సాడిక పారికలు గ్రామాల ప్రజలు శ్రమదానం చేసిన వారిలో ఉన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో మంత్రి అమర్నాథ్

విశాలాంధ్ర - కశింకోట: మండలంలోని జమాదులపాలెం గ్రామంలో క్రిస్మస్ వేడుకలలో ఆదివారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పాల్గొన్నారు. అనకాపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కరక సోము నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గుడివాడ అమరనాథ్ మాట్లాడుతూ అందరూ ఐక్యత కలిసి ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి పూలమాలలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ నాయుడు, సర్పంచ్ కరక రాజ్యలక్ష్మి శేషు, మాజీ ఉపసర్పంచ్ ఓమ్మి గంగు నాయుడు, సానబోయిన శ్రీను, ఒమ్మి రమణ, వైసిపి నాయకులు ,కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

కాఫీకి గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర - అనంతగిరి: ఏజెన్సీలో కాఫీ పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని గిరిజన కాఫీ రైతు సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నబాబు డిమాండ్ చేశారు. అనంతగిరి మండలం పెదకోట పంచాయతీ వెలమామిడి గ్రామంలో కాఫీ రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐటీడీఏ పరిధిలో కాఫీ రైతులకు బకాయి 60 కోట్లు డబ్బులు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. గిట్టుబాటు ధర కల్పించి కాఫీ రైతులకు బకాయిలను చెల్లించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో కాఫీ రైతు సంఘం మండల కన్వీనర్ శివేరి కొండలరావు, రాము, సన్యాసిరావు, నాగేశ్వరావు, అప్పారావు, సత్యం, సుబ్బారావు, చంటి, ప్రేమేష్, బొంజిబాబు, సాంబా లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

తారు రోడ్డుకు నోచుకోని గొట్టిపల్లి కల్లాలు రోడ్డు

విశాలాంధ్ర - ఆనందపురం: ప్రభుత్వాలు మారిన, పార్టీలు మారుతున్నా, నాయకులు మారుతున్న గాని ప్రభుత్వ వైఫల్యం కనిపిస్తుంది అనడానికి ఈ రోడ్డు ఉదాహరణ. వివరాల్లోకి వెళితే మండలంలో బంటుపల్లి వారి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గొట్టిపల్లి కల్లాల నుండి ఆకుల వారి కల్లాలకు వెళ్లే రోడ్డు తారురోడ్డు నిర్మాణానికి నోచుకోవడం లేదు. తారురోడ్డు కోసం సుమారు ఆరు సంవత్సరాల క్రితం రాళ్లు వేసి వదిలేశారు. వాహనదారులు నిత్యం నరక యాతన అనుభవి స్తున్నారు. గడపగడపలో శాసనసభ్యులు దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ రోడ్డుపైన శ్రద్ధ తీసుకొని మోక్షం కల్పించాలని గొట్టిపల్లి కల్లాల ప్రజలు కోరుతున్నారు.

సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - మల్కాపురం: విశాఖ పశ్చిమ ఇన్‌చార్జి ఆదారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో 58వ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు, టౌన్ ప్లానింగ్ చైర్మన్ గులిగిందాల లావణ్య ఆదివారం రజక సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లావణ్య మాట్లాడుతూ 58వ వార్డులో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గులిగిందాల కృష్ణ, సంఘ అధ్యక్షులు రామారావు, రాజు, గజ్జిలమ్మ, వేణుగోపాల్ రెడ్డి, ఎదురు రాజు, శ్రీరామ్మూర్తి, బాబీ, చంద్రరావు, సత్యవతి, సుబ్బ లక్ష్మి, కని, వెంకటరావు, కనకరాజు, శ్రీను బుజ్జి, శంకర్, పెంటరావు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికిన షఫి

విశాలాంధ్ర - పెందుర్తి: విశాఖ పర్యటనకు వచ్చిన పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజుకు, కాంగ్రెస్ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ షఫీ ఉల్లా ఘన స్వాగతం పలికారు. పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి విమానాశ్రయానికి వెళ్లిన షఫీ రుద్రరాజును శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛమందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా షఫీ మాట్లాడుతూ రుద్రరాజు నాయకత్వంలో ఏపీలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం రానుందని పేర్కొన్నారు.

రియల్ ఎస్టేట్ అభివృద్ధికి తోడ్పాటు

టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర - విశాఖ : విశాఖను పరిపాలన రాజధానిగా చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి చెప్పారు. విశాఖలో ఆదివారం క్రెడాయ్ ప్రాపర్టీ షో ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖలో పరిపాలన రాజధానికి అనుగుణంగా రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని చెప్పారు. రెరా రిజిస్ట్రేషన్‌లో జాప్యాన్ని నివారించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. టిడిఆర్ అంశంపై కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ రాజు ప్రతిభ అవార్డును ఆంధ్ర యూనివర్సిటీ ఆర్కిటెక్చర్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ చైర్మన్ బి శ్రీనివాసరావు, ప్రెసిడెంట్ ఎస్ ఆర్ కె రాజు, గౌరవ కార్యదర్శి అశోక్ కుమార్, ప్రోపర్టీ షో కన్వీనర్ వి శ్రీను పాల్గొన్నారు.

ముగిసిన అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

విశాలాంధ్ర -యలమంచిలి: ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణ రాజీవ్ గాంధీ క్రీడా మైదానంలో మూడు రోజుల పాటు జరిగిన 6వ రాష్ట్ర బాల బాలికల సబ్ జూనియర్ అంతర్ జిల్లాల వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానంలో విజేతలుగా నిలిచిన విజయనగరం జిల్లా బాలుర జట్టు,కడప జిల్లా బాలికల జట్లకు అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ భీశెట్టి సత్యవతి, డాక్టర్ విష్ణుమూర్తి, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మలు ట్రోఫీలను అందజేశారు. జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి జి.వి.వి ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో ఈ పోటీలు ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగాయి. ఆదివారం రాత్రి జరిగిన ఫైనల్స్‌లో బాలుర విభాగంలో హోరా హోరీగా విజయనగరం-శ్రీకాకుళం జట్లు, బాలికల విభాగంలో కృష్ణా- కడప జిల్లాల క్రీడాకారులు తలపడ్డారు. బాలుర వాలీబాల్ పోటీల్లో రన్నర్స్‌గా శ్రీకాకుళం, మూడో స్థానాన్ని విశాఖపట్నం,బాలికల విభాగంలో రన్నర్స్‌గా కృష్ణా జిల్లా,మూడో స్థానంలో పశ్చిమ గోదావరి జిల్లా జట్లు చేజిక్కించు కున్నాయి. ఆదివారం రాత్రి క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలందరికీ బహుమతులు, జ్ఞాపికలు, మెమెంటోలను అందజేశారు. రాష్ట్రస్థాయి పోటీలకు యలమంచిలి వేదిక కావడం తనకెంతో గర్వ కారణంగా ఉందని ఎంపీ బి.సత్యవతి అన్నారు. ఈ కార్యక్రమంలో సుకుమార్ వర్మ, ఎంపిపి గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేశ్వరరావు, గుప్తా,కౌన్సిలర్లు,వాలీబాల్ అసోసియేషన్ కోశాధికారి బ్రహ్మాజీ, సెక్రటరీలు, వైస్ ప్రెసిడెంట్ లు సత్యనారాయణ(రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు), గోవింద్ అప్పారావు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని వాజపేయి జయంతి

విశాలాంధ్ర - కొయ్యూరు : భారత మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలను కొండగోకిరి గ్రామంలో భాజాపా నేతలు ఘనంగా నిర్వహించారు. భాజపా మండల అధ్యక్షుడు ఎం.అప్పలరాజు ఆధ్వర్యంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నేతలు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శత్రు దేశాలకు దీటుగా భారత సైన్యాన్ని, ఆయుధ సంపత్తిని మెరుగుపరచిన మహోన్నత నాయకుడు ధైర్యశాలి మాజీ ప్రధాని వాజ్‌పేయ్ అని కొనియాడారు. దేశ ప్రధానిగా అనేక సంస్కరణలతో పాటు శత్రుదేశాలకు సైతం భారత్ వైపు చూడాలంటే వెన్నులో వణుకు పుట్టేలా చేసిన నేత ఆయన అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తోడు లోకుల గాంధీ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అరిమెల రాజు ఉపాధ్యక్షుడు రీమల చంద్రావు, బాజపా మండల మహిళా అధ్యక్షురాలు మంగతల్లి తదితర పలువురు పాల్గొని మాజీ ప్రధానికి ఘన నివాళులర్పించారు.

కామ్రేడ్ మంగరాజు వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - ఎటపాక : ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో సిపిఐ నాయకులు, మాజీ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, స్వర్గీయ అమరజీవి కామ్రేడ్ కందుకూరి మంగరాజు వర్ధంతి వేడుకలు ఆదివారం నిర్వహించారు. ముందుగా ఆయన స్థూపం వద్ద కుటుంబ సభ్యులు ఆయన సతీమణి ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ, కుమారుడు సుధీర్ చంద్ర నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్య ల పై పోరాడిన నేతని, పోలవరం నిర్వాశితుల సమస్యలపై తను చివరి వరకు పోరాడారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం ఎంపీటీసీ కంటే రాజు, భద్రమ్మ, సీపీఐ మండల కార్యదర్శి ఎలీషాల నాగరాజు, సహాయ కార్యదర్శి వాసం రాము, వాల్లభ నేని సత్య నారాయణ బలుసు పాపారావు, పద్దం సత్తెమ్మ, పూసా రాఘవులు, నరేష్, వరదా బ్రహ్మం ములిశెట్టి శేఖర్, ముసునూరి వెంకన్న బాబు ,కందుకూరి సూర్య నారాయణ, పొందు రమణయ్య, పసుపులేటి బాస్కరావు ,పిట్టల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: ఎటపాక మండలం వినాయక పురం, గౌరీదేవిపేట, నెల్లిపాక, మెడువాయి, గన్న వరం, కృష్ణవరం, నల్ల కుంట, నందిగామ, గుండాల, కన్నాయిగుడెం, కాపుగొంపల్లి గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వినాయకపురంలోని క్రీస్తు మందిరం పాస్టర్ రెవ పాల్ రాజు ఆధ్వర్యంలో ప్రార్ధనలు జరిపారు. గన్నేరుకోయ్యలపాడు జీస్ ఈ ఎలసి చర్చి పాస్టర్ ఏలీయా ఆధ్వర్యంలో గౌరీదేవిపేట ఏసుక్రీస్తు సీయోను మినిస్ట్రీస్ పాస్టర్ నవీన్ లాజరస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎటపాక వైస్ ఎంపిపి హాజరయ్యారు. చిన్నారులు ఆట పాటలతో అలరించారు. అనంతరం కెక్ కోసి అందరికీ పంచి పెట్టారు.

కొయ్యూరు: మండలంలోని రాజేంద్రపాలెం యునైటెడ్ చర్చిలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాస్టర్ సీయోను కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ పండుగ వేడుకలలో ఎంపీపీ బడుగు రమేష్, వైస్ ఎంపీపీ నూకాలమ్మ, జీసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, కొయ్యూరు చీడిపాలెం సర్పంచులు బాలరాజు సోమన్న దొర, మాజీ ఎంపీటీసీ వరహాలబాబు, తెలుగు యువత నేత చిరంజీవి తదితర పలువురు హాజరై క్రీస్తు జన్మదిన క్రిస్మస్ విశిష్టతను వివరించారు. అనంతరం పలువురు పేదలకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన చూపరులను అమితంగా ఆకట్టుకున్నాయి.

తగరపువలస: బంగ్లామెట్టలో గల సియోను ప్రార్ధన మందిరంలో మత బోధకుడు స్టెఫెన్ ఆద్వర్యంలో క్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సంఘ పెద్ద కాసులమ్మ కేకు కటింగ్ చేసి అందరికి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్ రాజ్ కుమార్ భక్తి శ్రద్దలతో కీర్తనలు పాడి జీసస్‌ని మహిమ పరచగా అనంతరం మత బోధకుడు స్టీఫెన్ క్రీస్తు జననం విశిష్టతను అందరికి బోధించారు. అనంతరం పారిశ్రామిక వేత్త అయిన మణికంఠ స్వీట్స్ బ్యాకరీ అదినేత ఆదిమూలపు నాగరాజు స్వంత నిధులతో దైవ మందిరంలో ఉండే పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ వేడుకలలో గుజ్జు రమణ ,భాగం మోషే ,ప్రకాశ్ భాగం స్వాతి సుధాకర్ , సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండల బేతిస్తా ప్రార్ధన మందిరంతో పాటు మండలంలోని పలు గ్రామల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రైస్తవ ప్రార్ధన మందిరాల్లో క్రిస్మస్ ఆరాధనలు చేస్తు ఒకరికి ఒకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసుకుని తినిపించుకున్నారు. క్రిస్మస్ తాత వేషాదరణ, క్రిస్మస్ పాటలు, క్రీస్తు చరిత్ర తదితర నృత్య ప్రదర్శనలు చేస్తు సందడి చేశారు. మండల కేంద్రంలోని బేతెస్థ ప్రార్ధన మందిరం, తీగలవలస పంచాయితీ గరుడాపల్లి, బిజ్జపల్లి గ్రామాల్లో ఐక్య క్రిస్మస్ నిర్వహించారు. క్రైస్తవులు చర్చికి భారీగా తరలివచ్చి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. దీంతో మండల వ్యాప్తండగా పండగా వాతవరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ సభ్యురాలు జంప్రంగి లిల్లీ, హుకుంపేట స్థానిక సర్పంచ్ వెంకట పూర్ణిమ, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు సురేష్ పలు చర్చిల్లో తిరుగుతూ క్రైస్తవ సోదరి, సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

రావికమతం: మండల వ్యాప్తంగా క్రిస్మస్ సందర్భంగా కొత్తకోట, మేడివాడ, దొండపూడి, రావికమతం, గర్నికం, గుడ్డిప, టి. అర్జాపురం, తట్టబంద, గుమ్మళ్లపాడు, తోటకూరపాలెం, జెడ్. కొత్తపట్నం, కన్నంపేట, మర్రివలస, గొంప, మట్టవానిపాలెం, మరుపాక తదితర గ్రామాల్లోని క్రీస్తు చర్చిల్లో క్రిస్మస్ సందడి శనివారం నుంచి నెలకొంది. చర్చిల వద్ద రంగు రంగుల విద్యుత్తు దీపాల అలంకరణ, నక్షత్ర గుర్తులు, క్రిస్మస్ ట్రీలు ఏర్పాటు చేశారు. ఆదివారం క్రిస్మస్ పండగ కావడంతో ప్రత్యేక ప్రార్ధనా కార్యక్రమాలు, హ్యాపీ క్రిస్మస్ వేడుకల్ని నిర్వహించారు

గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి ఒకరు మృతి చెందాడు. దువ్వాడ జి. ఆర్. పి ఎస్ఐ కాంతారామ్ తెలిపిన వివరాలు ప్రకారం లంకెంపాలెం రైల్వే క్రాసింగ్ వంతెన సమీపంలో ఘటన చోటుచేసుకుంది. వంతెన వద్ద జారిపడడంతో వాహనఇం ఢీకొని శరీర భాగాలు ముక్కలుగా విడిపోయి చల్లాచెదురుగా పడ్డాయని తెలిపారు. వృతునికి సుమారు 35 ఏళ్ళు ఉంటాయి. మాసిపోయిన దుస్తులు, ప్యాంటుపై ప్యాంటు చేసుకొని ఉండడంతో మతిస్థిమితులేని యాచకుడిగా భావిస్తున్నారు. మృత దేహాన్ని శవ పరీక్షల నిమితం అనకాపల్లి లో గల ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుని వివరాల కోసం తగి ఎప్ప శాంతారామ్ 76 739 06010 కు సంప్రదించాలన్నారు.

అదుపుతప్పిన బాతుల వ్యాన్

విశాలాంధ్ర - చింతూరు: బాతుల లోడ్‌తో వెళుతున్న వ్యాను చెట్టుకు ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో జరిగింది. వివరాల్లోకి వెళితే నెల్లూరు జిల్లా నుండి బాతులు లోడ్ చేసుకొని మహారాష్ట్ర వెళుతుండగా చింతూరు మండలంలోని సర్వేల గ్రామ వద్ద ఆదివారం తెల్లవారుజామున చెట్టును ఢీకొంది. ఈ ఘటనలో నెల్లూరు జిల్లా గనికొండ గ్రామానికి చెందిన కట్టా నరేష్ (33) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరికి కాళ్ళు విరిగాయి. కాళ్ళు విరిగిన సురేంద్ర, పాండ్యన్ అనే క్షతగాత్రులను హుటాహుటిన భద్రాచలం 108 వాహనం ద్వారా తరలించారు. చింతూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆధార్ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - చింతపల్లి: మండలంలోని చౌడుపల్లి సచివాలయం 1 కేంద్రంలో స్థానిక సర్పంచ్ గెమ్మెల లలిత, ఎంపిటిసి సభ్యురాలు మీనా కుమారిలు శాశ్వత ఆధార్ కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధార్ కార్డులో ఏర్పడిన అక్షర దోషాలు, వయసు తప్పుగా నమోదు కావడం తదితర కారణాల రీత్యా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేని అనేక మంది ఆధార్ కార్డు లబ్ధిదారుల అవసరార్థం ఆధార్ కేంద్రం అవసరం ఏర్పడిందని, ఈ సమస్యలను అధిగమించేందుకు సచివాలయంలో నేడు ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సింహాచలం, మత్య లింగం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

72 కేజీలు గంజాయి పట్టివేత

విశాలాంధ్ర - కోటవురట్ల: లారీలో అక్రమంగా తరలిస్తున్న 72 కేజీల గంజాయిని స్థానిక పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై నారాయణరావు తెలిపిన వివరాల ప్రకారం మండలంలో లింగాపురం జంక్షన్ వద్ద శనివారం రాత్రి వాహనాలు తనిఖీ చేశారు. వాహనాలు తనిఖీలో భాగంగా ఏపీ 16 వై 7909 నెంబర్ గల లారీని తనిఖీ చేయగా 72 కేజీల గంజాయి రెండు మూటలతో పట్టుబడినట్లు ఎస్సై తెలిపారు. నిందితుడు లక్ష్మీ లాల్ రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి. అతని వద్ద రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడిని కోర్టుకి తరలించినట్లు ఎస్సై నారాయణరావు తెలిపారు.

బజాజ్ అలియాంజ్ 'రెస్పెక్ట్ సీనియర్ కేర్ రైడర్' ప్రారంభం

విశాలాంధ్ర/విశాఖపట్నం: భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్‌లో ఒకట్కైన బజాజ్ అలయన్జ్ జనరల్ ఇన్సూరెన్స్, దాని ప్రత్యేకమైన ఆరోగ్య బీమా రైడర్ 'రెస్పెక్ట్ సీనియర్ కేర్ రైడర్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ రైడర్ వారి తల్లిదండ్రుల బాధ్యతను సజావుగా నెరవేర్చడంలో సహాయం చేస్తుంది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్, బీమా చేసిన వారికి వారి ఆందోళనలతో సహాయం చేయడానికి విస్తృతమైన సర్వీస్ ప్రొవైడర్‌లతో జతకట్టింది. సీనియర్ సిటిజన్‌లు ఎల్లప్పుడూ సాధ్యమైనంత ఎక్కువ స్థాయి సంరక్షణను అందుకుంటారని నిర్ధారించడానికి ఒకరితో ఒకరు సహకరించుకునే సేవలను, నిపుణుల సమగ్ర నెట్‌వర్క్‌ను కంపెనీ అందిస్తుంది. ఈ నెట్‌వర్క్‌ను వారు లేదా వారి కుటుంబ సభ్యులు ఎప్పుడైనా యాక్సెస్ చేయవచ్చు. ఈ ఉత్పత్తి కస్టమర్‌లను గణనీయమైన మొత్తంలో నగదును ఖర్చు చేయకుండా కాపాడుతుంది. ఆందోళనలను తగ్గిస్తుంది. వారి వేలికొనలకు అనేక సేవలను అందిస్తుంది.

బ్రాహ్మణ బంధుమిత్రులతో వన మహోత్సవం

విశాలాంధ్ర - పీఎం పాలెం: ప్రైవేటు, అర్చక పురోహిత కుటుంబాల ఆత్మీయ కలయిక అంగరంగ వైభవంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అర్చక, పురోహిత సంక్షేమ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులు అంబటిపూడి సుదీర్ కుమార్ శర్మ,కార్యదర్శి మావుదూరు సంపత్ కుమార్ శర్మ మారికవలస దరి శ్రీ కాశీ విశ్వేశ్వర దేవాలయ ప్రాంగణంలో నిర్వహించనున్న బ్రాహ్మణ ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని ముందుగా జిల్లా సంఘ అధ్యక్షులు అంబటిపూడి సుధీర్ కుమార్ శర్మ దంపతులుతో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం ప్రధాన అర్చకులు వేమకోటి అనంత పద్మనాభ శర్మ రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం బ్రాహ్మణ ఆత్మీయ కలయిక కార్యక్రమం రాష్ట్ర సంఘ అధ్యక్షులు వారితో దీపాప్రజ్వలన చేసి ఘనంగా ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అర్చక మరియు పురోహిత సంక్షేమ సంఘం అధ్యక్షులు వెలగలేటి సతీష్ శర్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వరప్రగడ విజయ కుమార్ రాజ్ శర్మ,రాష్ట్ర కార్యదర్శి అధికారుల కాళిదాసు శర్మ మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు అందరికి ఘనంగా పూర్ణకుంభంతోస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురిని సత్కరించారు.

యాదవుల ఐక్యతను చాటి చెప్పిన వనభోజన ఉత్సవం

విశాలాంధ్ర - పియం పాలెం: ఉమ్మడి విశాఖ జిల్లా యాదవ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో వనభోజన మహోత్సవం ఆదివారం మధురవాడ (జాతర) శిల్పారామంలో ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి విశాఖ జిల్లా నలుమూలల నుండి సుమారు 9000మంది పాల్గొన్న వనభోజన మహోత్సవంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర పౌరసరఫరా శాఖ మంత్రి కారుమూరు వెంకట నాగేశ్వరావు, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఎం.ఎల్.సి జంగాకృష్ణమూర్తి, టిడిపి జిల్లా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మేయర్ హరి వెంకటకుమారి, వి.యం. ఆర్.డి.ఎ. చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల, జీవీఎంసీ 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత, 8వ వార్డ్ కార్పొరేటర్ లోడగల అప్పారావు, వీరితోపాటు జీవీఎంసీకి చెందిన 20 మంది కార్పొరేటర్లు, ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన వివిధ రాజకీయ పార్టీల దురంధర్లు పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరు వెంకట నాగేశ్వరావు మాట్లాడుతూ యాదవలు సామాజికంగా, ఆర్థికంగా బలపడాలని, యాదవ కులస్తులు రాజకీయ పార్టీలకు అతీతంగా ఒక్కతాటిపై నిలచి ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, పల్లా శ్రీనివాస్, ఎం.ఎల్.సి లు జంగాకృష్ణమూర్తి, వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా యాదవ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఓమ్మిసన్యాసిరావు, ఉపాధ్యక్షులు మొల్లిలక్ష్మణరావు, ఓమ్మి అప్పారావు, కార్యదర్శి మొల్లి అప్పారావు, యువత అధ్యక్షులు పల్లాదుర్గారావు తదితరులను.. వక్తలు అభినందించారు.

ఐటీడీఏ పీఓను వెంటనే సరెండర్ చేయాలి

విశాలాంధ్ర - పాడేరు: గిరిజన ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తూ గిరిజన ప్రజా ప్రతినిధులను హేళన చేస్తున్న గిరిజన వ్యతిరేకైనా పాడేరు ఐటీడీఏ పివో రోణంకి గోపాలకృష్ణను ప్రభుత్వం తక్షణమే సరెండర్ చేయాలని గిరిజన విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా విజయవంతంగా సాగుతున్న దీక్ష శిబిరాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ పర్వదినాన ఉద్యమ నాయకులు, దీక్ష శిబిరం వద్ద క్రిస్టమస్ కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. గిరిజన ఉద్యోగులపై వేధింపులకు పాల్పడుతూ గిరిజన ప్రాంత ప్రజా ప్రతినిధులను హేళన చేస్తూ గిరిజన వ్యతిరేకి అయిన పాడేరు ఐటీడీఏ పిఓ రోణంకి గోపాలకృష్ణను తక్షణమే ప్రభుత్వం సరెండర్ చేసే వరకు ఉద్యమం ఆగదని అన్నారు. అవసరమైతే ఉదృతం చేస్తామని హెచ్చరించారు. పెదబయలు మండల తహసిల్దార్ ఆత్మహత్య చేసుకోవడానికి , పాడేరు ఐ టి డి ఎ పిఓ రోణంకి గోపాలకృష్ణ వేధింపులే కారణమని మృతి చెందక ముందు తన సిబ్బందితో చెప్పినట్లు వస్తున్న ఆరోపణలపై ఐటీడీఏ పిఓ నుండి నేటికీ వివరణ కోరలేదని, పిఓ గోపాల కృష్ణను రక్షించడానికి, సామాన్య గిరిజన ఉద్యోగులను సస్పెండ్ చేయడం తగదని, వారి సస్పెండ్ తక్షణమే ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ, కో కన్వీనర్ కిల్లో ప్రభుదాస్, చిన్నారావ్, మువ్వల లక్ష్మణరావు, కదేలి చంటి బాబు, గిరిజన నిరుద్యోగుల సంఘం అధ్యక్షులు ఖర్జవై కుమార్, కే లత కుమారి, జీవన్ కృష్ణ, వరల్ బాబు, గిరిజన సంఘం నాయకులు రామారావు, ప్రసాద్ రావణ్, తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకు 75 శాతం ఉపాధి కల్పించాలి

విశాలాంధ్ర - పరవాడ: భూ నిర్వాసిత గ్రామాల స్థానికులకు ఫార్మా కంపెనీల్లో 75 శాతం ఉపాధి కల్పించాలని మండల వైకాపా మాజీ అధ్యక్షుడు బొద్దపు చిన్నారావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఫార్మాసిటీ రాంకీ ఫైర్ స్టేషన్‌లో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. కంపెనీల కాంట్రాక్టర్ల వద్ద చాలా ఏళ్లుగా పనిచేస్తున్న నిర్వాసితులకు ప్రతీ సంత్సరం ఇంక్రిమెంట్ రూ. 5వేలతో పాటు బోనస్ ఇవ్వాలని లేనిపక్షంలో కంపెనీ ఉద్యోగులుగా పరిగణించాలని డిమాండ్ చేశారు. సీఈటిపి సివిల్ విభాగంలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు పురుషులతో సమానంగా వేతనం చెల్లించాలన్నారు. ఫార్మా కంపెనీల కోసం భూములిచ్చిన రైతులకు రాంకీ యాజమాన్యం ఇంటికో ఉద్యోగం లేదా నివాసాలు, భూములు కోల్పోయిన నిర్వాసితులకు జీవనోపాధి నిమిత్తం ప్రతి ఇంటికి నెలకు రూ.10వేల చొప్పున చెల్లించాలన్నారు. ఫార్మా కాలుష్యం కారణంగా కిడ్నీ, క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులతో మృత్యువాత పడిన నిర్వాసిత గ్రామాల కుటుంబాలకు నష్ట పరిహారం నెలసరి జీవనోపాధి కింద నెలకు రూ. 20 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై అధికారులు, ఎమ్మెల్యే అదీప్ రాజ్ చొరవ తీసుకొని స్థానికులకు, నిర్వాసితులకు న్యాయం చేయాలని చిన్నారావు డిమాండ్ చేశారు.

రక్తహీనతతో టెన్త్ విద్యార్థి తీవ్ర అస్వస్థత

విశాలాంధ్ర - రావికమతం: మండలంలోని కొత్తకోటకు చెందిన గర్రెడ్డి నీరజ్ (15) అనే పదో తరగతి విద్యార్థి రక్తహీనత వ్యాధి బారినపడ్డాడు. ప్రస్తుతం వ్యాధి తీవ్రత ఎక్కువయి ప్రాణాపాయ స్థితికి చేరాడు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన ఆసుపత్రుల్లో చూపించినా నయం కాకపోవడంతో హైదరాబాద్‌లోని నిజాం ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకెళ్లగా అతడికి బోన్ మెరో ట్రాన్స్ ప్లాంటేషన్ చేయవలసి ఉందని అక్కడి వైద్యులు నిర్ధారించారు. వైద్యం కోసం రూ. 30 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడం జరిగింది. తల్లిదండ్రులది పేద కుటుంబం. కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. నీరజ్ స్థానిక జడ్పీ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్నాడు. తీవ్ర రక్త హీనతతో బాదపడుతున్న నీరజ్ను ఆసుపత్రులకు తిప్పడం, వైద్య పరీక్షలు నిమిత్తం వారి దగ్గర ఉన్న డబ్బంతా ఖర్చు చేశారు. చేతిలో చిల్లి గవ్వలేని స్థితిలో కుమారుడికి బోన్ మెరో ట్రాన్స్ ప్లాంటేషన్ చేయాల్సి రావడం, అందుకు రూ. 30 లక్షలు కావాల్సి ఉండటంతో ఆ తల్లిదండ్రులకు ఎటూ పాలుపోని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వం ద్వారా సిఎం రిలీఫ్ ఫండును మంజూరు చేయించాలని స్థానిక వైకాపా నాయకులను ఆశ్రయించారు. దాతలు తమకు తోచిన రీతిలో ఆర్థిక సాయంను విద్యార్థి తల్లి జి.నాగమణి బ్యాంకు ఖాతా నెంబరు. 30329345882కు అందించి ఆదుకోవాలని దాతలను విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆర్యవైశ్యులకు సమాజంలో ఎంతో పేరు ప్రఖ్యాతలు

విశాలాంధ్ర - కశింకోట: ఆర్యవైశ్యులకు సమాజంలో ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని,వ్యాపారానికి పరిమితం కాకుండా విద్యారంగంలో రాణించి దేశ విదేశాల్లో ఆర్య వైశ్యులు ఎంతో గౌరవంతో గుర్తింపు పొందుతున్నారని రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కొలగట్ల వీరభద్ర స్వామి అన్నారు.ఆదివారం అనకాపల్లి నియోజకవర్గ స్థాయి ఆర్యవైశ్య వన సమరాధన కార్యక్రమం కశింకోట ప్రభాకర్ చౌదరి తోటలో జరిగింది.ఈ కార్యక్రమానికి డిప్యూటీ స్పీకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశ్యులు అనగానే సేవాత్పరుడని, నేటితరం ఎక్కడ సేవా కార్యక్రమాలు చేప్పట్టిన అక్కడ మన ఆర్య వైశ్యులు భాగస్వాములు అవుతున్న విషయాన్ని గుర్తు చేశారు. ఎక్కడైనా ఆర్య వైశ్యులు ఐక్యతగా ఉండాలని, ఏ రంగంలో కాళ్ళు పెట్టిన ఆరంగంలో విజయవంతం అవుతున్నారని చెప్పారు.ఇప్పుడు కేవలం ఆర్య వైశ్యులు వ్యాపారానికి పరిమితి కాకుండా విద్యా రంగంలో రాణిస్తున్నారని, తన కుమార్తె డాక్టర్‌గా అలాగే ఎంతోమంది లాయర్లు ఇంజనీర్లు ఐటి రంగాలలో దేశ విదేశాలలో స్థిరపడిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో అనకాపల్లి కన్యకాపరమేశ్వరి దేవస్థానం అధ్యక్షుడు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కోరుపోలు జగదీశ్వరరావు, కార్యదర్శి శ్రీధరాల సోమరాజు, వాసవీ బాల విహార్ చైర్మన్ కె.వి.వి రమణయ్య,కరస్పాండెంట్ పల్లపోతు మురళీకృష్ణ, వైశ్య యువజన సంఘము అధ్యక్షుడు సూరే సతీష్ కుమార్, కార్యదర్శి గుండా సాయి గోపాల్, కోశాధికారి వెలగా కాశీపతి తదితరులు ఉన్నారు. డిప్యూటీ స్పీకర్ వీరబ్రహ్మేంద్రస్వామినీ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.

స్వశక్తితో ఎదిగిన నాయకుడు కోలగట్ల...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి స్వశక్తితో ఎదిగిన నాయకుడు అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రస్తుతించారు. వీరభద్ర స్వామి ఉప సభాపతిగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో స్థానిక ఉడా చిల్డ్రన్ ఎరీనాలో ఆదివారం ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఆర్య వైశ్యులు అందరికీ ఆదర్శనీయులని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలోనూ కనీసం ఒక్క ఆర్యవైశ్య కుటుంబమైన ఉంటుందని అన్నారు. ఆర్యవైశులు ఇతరులకు హాని తలపెట్టరని, అవసరమైతే ఇతరులకు సహకారం అందిస్తారని ఆయన అన్నారు. మా తండ్రి గారైనా, తానైనా ఎన్నికల్లో కట్టే డిపాజిట్ మొత్తాన్ని ఆర్యవైశ్యుల చేతుల మీదుగానే తీసుకునే సంప్రదాయం ఉందని అమర్నాథ్ చెప్పారు. రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉన్న ఈ కులస్తులు రాజకీయాల్లో రాణిస్తున్నారని అన్నారు. అనంతరం కోట్లగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ తనను శాసనసభ ఉప సభాపతిగా ఎంపిక చేసి ఆర్యవైశ్య సామాజిక వర్గానికి గౌరవాన్ని ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్య వైశ్య మహా సభ ,వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సంయుక్తంగా నిర్వహించే ఈ సన్మాన కార్యక్రమంలో వైస్ జెన్ సభ్యులు పైడ కృష్ణప్రసాద్, శోభన్ ప్రకాష్, కంకటాల మల్లిక్, గ్రంధి మల్లికతోపాటు అనేకమంది ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ జిల్లా సంఘం ఆర్థికసాయం

విశాలాంధ్ర - పెందుర్తి: మండలంలోని చింతల అగ్రహారంలో విద్యుధాఘాతంతో ఇల్లు దగ్దమై సర్వస్వం కోల్పోయిన కడియం కనకరాజు కుటుంబానికి విశాఖ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆర్థిక సహాయం అందించింది. సమాచారం తెలుసుకున్న సంఘం అధ్యక్షులు శివకోటి శ్రీనివాసరావు, సభ్యులు రాయల లక్ష్మణరావు, బంగారు సురేష్,

గంగాధర్ తదితరులతో కలిసి ఆదివారం ఉదయం ఆ గ్రామానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. కమిటీ తరపున నగదు సాయమందించారు. కూతురు వేడుక కోసం దాచుకున్న 7 తులాలు బంగారం, 50 తులాలు వెండి, రూ. 3.5 లక్షలు నగదు అగ్నికి ఆహుతి కావడం తెలిసిందే. కట్టుబట్టలతో మిగిలిన ఆ కుటుంబాన్ని మానవతాదృక్పథంతో ఆదుకోవాలని సంఘం నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

శ్రీ మోదకొండమ్మను దర్శించుకున్న ముమ్మన

విశాలాంధ్ర - పెందుర్తి: పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారిని జీవీఎంసీ 95వ

వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు, రమణమ్మ దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసిన ముమ్మన దేముడు దంపతులకు రాష్ట్ర మెడికల్ కౌన్సిలర్ సభ్యులు నర్సింగరావు, జి. మాదుగుల ఎం.డి.ఓ రమేష్, ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి అమ్మవారి తీర్థప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం అందజేసారు.

యువత క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర - కే కోటపాడు: యువత క్రీడల్లో రాణించాలని జనసేన పార్టీ మండల నాయకులు కుంచా అంజిబాబు తెలిపారు. ఆదివారం ఈ మండలం శ్రుంగవరం గ్రామ యువ కులకు వాలీబాల్ కిట్ ను అందించారు. క్రీడల పట్ల ఆసక్తి గల యువకులను ప్రోత్సహించడానికి ఇప్పటికే పలు గ్రామాల్లో జనసేన పార్టీ తరఫున క్రీడా సామాగ్రి పంపిణీ చేసినట్టు తెలి పారు. ఈ కార్యక్రమంలో కొటానుకోటి, మజ్జి ఈశ్వర రావు, రాజు, మహేష్ గోవింద, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్‌లకు సామాజిక న్యాయం జరగాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: క్రిస్టియన్‌లకు సామాజిక న్యాయం జరగాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ డిమాండ్ చేశారు. క్రిస్మస్ సందర్భంగా అంబేద్కర్ నగర్‌లోని పరివర్తన నిలయంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అనంతరం కృష్ణస్వరూప్ మాట్లాడుతూ క్రిస్టియన్‌లలో మెజారిటీ కమ్యూనిటీలో దళిత కులాలే అధికంగా ఉన్నారని తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్లను 30శాతానికి పెంచి దళిత క్రిస్టియన్‌లను ఎస్సీ జాబితాలో చేరుస్తూ పార్లమెంటులో ప్రత్యేక చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు దువ్వాడ దావీదు, పట్టణ అధ్యక్షుడు జెక్కల సూరిబాబు, పట్టణ మహిళా అధ్యక్షురాలు బోడపాటి లక్ష్మి, చిట్టిమూరి గోవిందు, మార్తి సింహాచలం పాల్గొన్నారు.

యాదవ సంఘ పిక్నిక్‌కు తరలిన నాయకులు



విశాలాంధ్ర - మల్కాపురం: పశ్చిమ నియోజకవర్గం నుండి యాదవ్ సంక్షేమ సేవా సంఘం నుండి జిల్లా యాదవ సంఘం వనభోజనం పిక్నిక్ ఆదివారం పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆదివారం బస్సులలో జండా ఊపి బయలుదేరడం జరిగినది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులు పశ్చిమ నియోజకవర్గం యాదవ వంశం సంక్షేమ సంఘం ఫౌండర్ మూర్తి యాదవ్ 59 వ వార్డు కార్పొరేటర్ పుర్రి సురేష్ యాదవ్, పశ్చిమ నియోజకవర్గ యాదవ్ వంశం సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ నమ్మి అప్పల సత్యనారాయణ లు బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి ఉరుకుటి మహేష్, యాదవ్ నూనెల సన్యాసిరావు యాదవ్, వల్ల శ్రీనివాస్ యాదవ్ , డొప్ప సన్యాసిరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.